# గ్యారెంటీ లేని పార్టీ.. కాంగ్రెస్

**ఐదేళ్లకోసారి వచ్చే టూరిస్టులను పక్కనబెట్టాలి**

**కాంగ్రెస్ పార్టీని ప్రజలు సమాధి చేయాలి**

**ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి**

**గులాబీమయమైన గ్రామాలు**

**11 గ్రామాల్లో పెద్ది విస్తృత ప్రచారం**



ప్రచారపథం పైనుంచి మాట్లాడుతున్న ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

నర్సంపేటరూరల్, నవంబర్ 15: గ్యారెంటీ లేని పార్టీ కాంగ్రెస్ అని, అలాంటి పార్టీని ప్రజలు విశ్వసించే పరిస్థితిలో లేరని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. నర్సంపేట మండలంలోని నాగుర్లపల్లి, మాదన్నపేట, భోజ్యానాయక్‌తండా, భాంజీపేట, చంద్రయ్యపల్లి, రాజేశ్వర్‌రావుపల్లి, దాసరిపల్లి, కమ్మపల్లి, పర్శనాయక్‌తండా, రాజపల్లి, ముగ్దుంపురంలో బుధవారం ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి రెండో విడుత ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఉదయం 8 గంటలకు ప్రారంభమైన ప్రచార కార్యక్రమాలు.. సాయంత్రం వరకూ జోరుగా కొనసాగాయి. ఈ సందర్భంగా ఆయనకు మహిళలు బతుకమ్మలు, బోనాలు, కోలాటాలతో, పురుషులు డప్పుచప్పుళ్లతో ఘన స్వాగతం పలికారు. అనంతరం పెద్ది మాట్లాడుతూ మారుమూల తండాలు, గ్రామాలను అభివృద్ధి చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. ఈ ప్రాంతానికి గోదావరి జలాలు తీసుకొచ్చి రైతాంగం పాదాలు కడినట్లు తెలిపారు. సీఎం కేసీఆర్ సహకారంతో నర్సంపేట నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానన్నారు. తన గెలుపు ఖాయమైందని, ఇక మిగిలింది మెజార్టీయేనని తెలిపారు. మాదన్నపేట మినీ ట్యాంక్ బండ్ కోసం సీఎం కేసీఆర్ రూ. 7.50 కోట్ల నిధులు అందించారని, స్వతహాగా కాంట్రాక్టర్ అయిన మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అప్పట్లో టెండర్లు వేయగా.. నిధులు స్వాహా చేసిన కాంగ్రెస్ నాయకులను గ్రామాల్లో ఎక్కడికక్కడే నిలదీయాలని కోరారు.



నర్సంపేట రూరల్: గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే పెద్ది

ప్రజా సమస్యలను పట్టించుకోకుండా ఐదేళ్లకోసారి టూరిస్టుల్లా వచ్చే నాయకులను నిలదీయాలని కోరారు. నిత్యం ప్రజల మధ్య ఉంటున్న తనను మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీని ప్రజలు సమాధి చేయడానికి సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ మోతె కళావతి, జడ్పీటీసీ కోమాండ్ల జయ, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు నామాల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి ఈర్ల నర్సింహరాములు, రైతుబంధు సమితి మండల కన్వీనర్ మోతె జయపాల్‌రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు కొడారి రవన్న, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు భూక్యా వీరన్న, క్లస్టర్ ఇన్‌చార్జీలు మచ్చిక నర్సయ్యగౌడ్, మోతె పద్మనాభరెడ్డి, కోమాండ్ల గోపాల్‌రెడ్డి, కడారి కుమారస్వామి, తాళ్లపల్లి రాంప్రసాద్, కట్ల సుదర్శన్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ మురాల మోహన్‌రెడ్డి, సర్పంచ్‌లు మొలుగూరి చంద్రమౌళి, భూక్యా లలిత, గాంధీ, బరిగెల లావణ్య, బొజ్జ యువరాజ్, వల్లుబెల్లి రంగారెడ్డి, నామాల భాగ్యమ్మ, పెండ్యాల జ్యోతి, ఎంపీటీసీ వల్లుబెల్లి విజయ, ఊడ్గుల రాంబాబు, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

**బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం**

బీఆర్‌ఎస్‌తోనే రాష్ట్రంలో అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే పెద్ది అన్నారు. మండలంలోని చంద్రయ్యపల్లి, నాగుర్లపల్లి, భోజ్యానాయక్‌తండాలోని కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు పెద్ది సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా సుమారు 25 మందికి పెద్ది గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. నియోజకవర్గ ప్రజలు తనను మరోసారి ఆశీర్వదిస్తే.. నర్సంపేట డివిజన్‌ను మరింత అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు నామాల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి ఈర్ల నర్సింహరాములు, చంద్రయ్యపల్లి సర్పంచ్ బరిగెల లావణ్య-కిశోర్‌కుమార్, ఎంపీటీసీ పెద్ది శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షుడు జర్పుల వీరన్న, నాయకులు పెద్ది తిరుపతిరెడ్డి, రాచర్ల నాగరాజు, వార్డు సభ్యులు రాజు, బయ్య నవీన్, కార్యదర్శి ఐలయ్య, సంతోష్‌రెడ్డి పాల్గొన్నారు.

# ఎన్నికల బరిలో 102 మంది

- **24 మంది నామినేషన్ల ఉపసంహరణ**
- **వరంగల్, హనుమకొండ జిల్లాల్లో జాబితా ఖరారు**
- **తూర్పులో 29, పశ్చిమ 15, వర్ధన్నపేట 14, పరకాల 28, నర్సంపేటలో 16 మంది ఫైనల్**

వరంగల్, నవంబర్ 15: వరంగల్, హనుమకొండ జిల్లాలో అసెంబ్లీ నియోజకవర్గాల అభ్యర్థులను బుధవారం ఖరారు చేశారు. రెండు జిల్లాల్లో కలిపి మొత్తం 102 మంది బరిలో నిలిచారు. వరంగల్ తూర్పు నియోజవర్గ బరిలో 29 మంది ఉన్నారు. కేవలం ఇద్దరు స్వతంత్ర అభ్యర్థులు మాత్రమే నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. రాజనాల శ్రీహరి, ఆడెపు నగేశ్ విత్‌డ్రా చేసుకున్నారు. కాగా, తూర్పులో 29 మంది బరిలో నిలువడంతో రెండు ఈవీఎంల వినియోగం తప్పనిసరిగా మారింది.

**బరిలో నిలిచిన అభ్యర్థులు వీరే..**

నన్నపునేని నరేందర్, ఎర్రబెల్లి ప్రదీప్‌రావు, కొండా సురేఖ, చిత్రపు పుష్పితలయ, కమకర్ ఇజ్జగిరి, జగదీశ్వర్ సుంచు, పనికెల శ్రీనివాస్, వావిలాల రాజేందర్, కేడల ప్రసాద్, కౌటం రవీందర్, కె.రవి, ప్రమీల జన్ను, సంద్ర జాన్సన్, రంగరాజు రవీందర్, బోళ్ల రామకృష్ణ, పల్లకొండ మల్లేశ్వరి, ప్రభభాను లక్ష్మణ్, ఎదులాపురం కార్తీక్, పోలెపాక చంద్రకళ, లింగమూర్తి తోట, అనిల్ చింతల, భవంతుల రాధిక, సంద్ర ప్రదీప్, శ్వేత జోగు, కుడికాల రాధాకిషన్, వన్నాల శ్రీనివాస్, పరంజ్యోతి జన్ను, శ్రీకాంత్ పూసల, కమ్మికార్ రంజిత్‌కుమార్ ఎన్నికల బరిలో నిలిచారు.

ముగిసిన నామినేషన్ల ఉప సంహరణ ప్రక్రియ

**'పశ్చిమ'లో ఐదుగురు విత్‌డ్రా**

హనుమకొండ: వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో ఐదుగురు అభ్యర్థులు నామినినేషన్లను ఉప సంహరించుకోగా, 15 మంది బరిలో నిలిచినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, హనుమకొండ ఆర్డీవో ఎల్.రమేశ్ తెలిపారు. బీఆర్‌ఎస్ నుంచి దాస్యం వినయ్‌భాస్కర్, కాంగ్రెస్ నుంచి నాయిని రాజేందర్‌రెడ్డి, బీఎస్పీ నుంచి మాదారపు రవికుమార్, బీజేపీ నుంచి రావు పద్మ, తెలంగాణ ద్రావిడ ప్రజల పార్టీ నుంచి ఐలాపురం వేణుచారి, ధర్మసమాజ్ పార్టీ నుంచి కొగిల రూప, మార్క్యిస్ట్ కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (యునైటెడ్) నుంచి గడ్డం నాగార్జున, అలయెన్స్ ఆఫ్ డెమోక్రటిక్ రిఫామ్స్ ఫార్టీ నుంచి గట్ల యుగేంధర్, అజాద్ సమాజ్ పార్టీ నుంచి సయ్యద్ షాజిహషీర్, స్వతంత్ర అభ్యర్థులు మహ్మద్ ఖలీలొద్దిన్, కుందూరు కృష్ణ, గుజ్జుల శ్రీనివాస్‌రెడ్డి, గుర్రం జక్కయ్య, బొమ్మగాని భార్గవ్, పూసల సత్యప్రకాశ్ బరిలో ఉన్నారు. నామినేషన్లు ఉప సంహరించుకున్న వారిలో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బాక్ జంగా రాఘవరెడ్డి, స్వతంత్ర అభ్యర్థులు ఇమ్మడి రవి, ఉల్లెంగుల యాదగిరి, జన్ను మధు, బహుజన్ రిపబ్లికన్ సోషలిస్టు పార్టీ సీతా రాజ్‌కుమార్ ఉన్నారు.

**వర్ధన్నపేట ఆరుగురు విత్‌డ్రా..**

వర్ధన్నపేట: వర్ధన్నపేట శాసనసభ స్థానానికి 14 మంది అభ్యర్థులు బరిలో నిలిచినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే తెలిపారు. ఆరుగురు సభ్యులు విత్‌డ్రా చేసుకున్నట్లు పేర్కొన్నారు. శ్రీమతి అరూరి నిర్మల, ఇసంపెల్లి వేణు, ఇల్లందుల శోభన్‌బాబు, జోగు శ్యామ్, తాటికాల సతీశ్, ఐత ప్రవీణ్ ఉపసంహరించుకున్న వారిలో ఉన్నారు. బీఆర్‌ఎస్ అభ్యర్థి అరూరి రమేశ్, కాంగ్రెస్ అభ్యర్థి కేఆర్.నాగరాజు, బీజేపీ అభ్యర్థి కొండేటి శ్రీధర్‌తోపాటు 11 మంది బరిలో నిలిచారు.

**పరకాలలో 8 మంది ఉపసంహరణ**

పరకాల: వచ్చే ఎన్నికల్లో పరకాల అసెంబ్లీ నియోజకవర్గం నుంచి 28 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. మొత్తం 41 మంది అభ్యర్థులు నామినేషన్ వేయగా, ఐదు తిరస్కరణకు గురయ్యాయి. 8 మంది అభ్యర్థులు ఉపసంహరించుకున్నారు. దీంతో 28 మంది బరిలో నిలిచారు. చల్లా జ్యోతి, బండి శంకర్, ఉప్పుల శ్రీనివాస్, సోల్తి కిరణ్ కుమార్‌గౌడ్, బానోత్ అనిల్‌కుమార్, పి.భాగ్యశ్రీ, పి.డేవిడ్ రాజ్, ఉల్లెంగల అశోక్ పవన్ నామినేషన్లు ఉపసంహరించుకున్నారు. చల్లా ధర్మారెడ్డి(బీఆర్‌ఎస్), పగడాల కాళీప్రసాద్‌రావు(బీజేపీ), రేవూరి ప్రకాశ్‌రెడ్డి(కాంగ్రెస్), ఆముదాలపల్లి మల్లేశం(బీఎస్పీ), రిజిస్టర్డ్ రాజకీయ పార్టీల నుంచి అబ్బాడి బుచ్చిరెడ్డి, కుమారస్వామి గోనె, దేవరాజు పెండల, దొంతుల శ్రావణ్, పూరెళ్ల రమేశ్, యువరాజు సంగెకారి, రమేశ్‌బాబు శనిగరపు, స్వతంత్ర అభ్యర్థులుగా అర్షం అశోక్, అందె కుమారస్వామి, కృపాకర్ బొచ్చు, కొలగాని సురేశ్, గజ్జి విష్ణు, గణిపాక కోర్నెల్, గుండా రాము, గోనె రాజు, చిమ్మని దేవరాజ్, నల్లెల్ల సతీశ్, ప్రసాద్ సంఘి, పెండ్లి జనార్దన్, పెండెల కుమారస్వామి, బొల్లు రాజిరెడ్డి, బూర్గుల రాంచందర్‌రావు, ఏ రవీందర్, టి.రామ్మూర్తి బరిలో ఉన్నారు. అనంతరం రిటర్నింగ్ అధికారి కె.శ్రీనివాస్ బరిలో నిలిచిన అభ్యర్థులతో సమావేశమై గుర్తులు కేటాయించారు.

**బరిలో నుంచి తప్పుకున్న ముగ్గురు**

నర్సంపేట: నర్సంపేట నియోజకవర్గంలో 16 మంది ఎన్నికల బరిలో ఉన్నారు. ముస్కె అమర్, నూనె అనిల్‌కుమార్, గడ్డం ఆంజనేయులు నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. మొత్తం 24 మంది నామినేషన్లు వేయగా ఐదింటిని తిరస్కరించారు. మిగిలిన 19 నామినేషన్లలో ముగ్గురు విత్‌డ్రా చేసుకోగా, 16 మంది ఎన్నికల బరిలో నిలిచారు. బీఆర్‌ఎస్ నుంచి పెద్ది సుదర్శన్‌రెడ్డి, కాంగ్రెస్ నుంచి దొంతి మాధవరెడ్డి, బీజేపీ నుంచి డాక్టర్ కంభంపాటి పుల్లారావు, బీఎస్పీ నుంచి గుండాల మదన్‌కుమార్, ఆరెల్లి లలిత, గోనె యువరాజు, బానోత్ శ్రీనివాస్, గుండెబోయిన రమేశ్, పెద్దారపు రమేశ్, ఉంద్రాతి వీరస్వామి, ఇమ్మడి చిన్నికృష్ణ, డాక్టర్ పెంచాల శ్రీనివాస్, మొగిలి ప్రతాపరెడ్డి, బానోత్ ప్రేమ్‌లాల్, భూషబోయిన సురేశ్, మొగిలిచర్ల సందీప్ ఎన్నికల బరిలో ఉన్నారు.



కరపత్రం ఆవిష్కరిస్తున్న వంగపల్లి శ్రీనివాస్

## బీఆర్‌ఎస్‌కే ఎమ్మార్పీఎస్(టీఎస్) మద్దతు

- **వర్గీకరణ చేయకుండా దళితులను మోసం చేస్తున్న బీజేపీ**
- **అంబేద్కర్ ఆశయాలకనుగుణంగా సీఎం కేసీఆర్ పాలన**
- **రాష్ట్ర అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్ స్పష్టీకరణ**

కాశీబుగ్గ, నవంబర్ 15: తెలంగాణ రాష్ట్రంలోని మాదిగలు కారు గుర్తుకే ఓటు వేసి బీఆర్‌ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (టీఎస్) రాష్ట్ర అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. వెంకట్రామ జంక్షన్‌లో జిల్లా అధ్యక్షుడు నామిండ్ల చిన్నస్వామి ఆధ్వర్యంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీఆర్‌ఎస్‌కు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు కరపత్రం ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే ఎస్సీ వర్గీకరణ చేస్తామని మాట ఇచ్చి తప్పడమే కాకుండా మనువాద సిద్ధాంతాన్ని ముందుకు తీసుకెళ్తున్న బీజేపీకి మాదిగలు మద్దతు ఇవ్వరని స్పష్టం చేశారు. ఎస్సీ వర్గీకరణ తమ న్యాయమైన డిమాండ్ అన్నారు. దళిత బహుజనులకు బీజేపీ వ్యతిరేకమని ఆరోపించారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చాక దేశవ్యాప్తంగా దళితులపై దాడులు పెరిగిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. చదువు వల్ల జ్ఞానం వస్తుందని, జ్ఞానం వల్లే డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించారన్నారు. పూలే, అంబేద్కర్ ఆశయాలకనుగుణంగా సీఎం కేసీఆర్ పాలన అందిస్తున్నారని, మాదిగలు బీఆర్‌ఎస్‌కే మద్దతు పలుకుతున్నట్లు వెల్లడించారు. 2014, 2018లో తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ కోసం తీర్మానం చేయడమే కాకుండా స్వయంగా కేసీఆర్ ఢిల్లీకి వెళ్లి వర్గీకరణ న్యాయమైన డిమాండ్ అని ప్రధాని మోదీని కలిశారని గుర్తు చేశారు. గతంలో వర్గీకరణ విషయంలో కాంగ్రెస్ పార్టీ కమిటీల పేరుతో కాలయాపన చేస్తూ మాదిగలను మోసం చేసిందన్నారు. తెలంగాణ అమరవీరులను గుర్తించినట్లుగానే సీఎం కేసీఆర్ 14 మంది మాదిగ అమరవీరులను గుర్తించి ఆర్థిక సాయం అందించిందన్నారు. సమావేశంలో రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు కేదాసి మోహన్, పందుల సంజీవ, ఇల్లందుల రాజేశ్ కన్నా, కొండ్ర ఎల్లయ్య, ఎలుకటి రాజయ్య, గడ్డం భద్రయ్య పాల్గొన్నారు.

## ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు అప్రమత్తంగా ఉండాలి

**కేంద్ర ఎన్నికల పోలీస్ పరిశీలకుడు రాజేశ్‌కుమార్**

పోచమ్మమైదాన్, నవంబర్ 15: ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు నిత్యం అప్రమత్తంగా ఉండాలని కేంద్ర ఎన్నికల పోలీస్ పరిశీలకుడు రాజేశ్‌కుమార్ అన్నారు. తూర్పు నియోజకవర్గంలోని పోచమ్మమైదాన్, సీకేఎం దవాఖాన ప్రాంతాలను బుధవారం ఆయన సందర్శించి ఫ్లయింగ్ స్క్వాడ్ నిర్వహిస్తున్న విధులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్‌ను కచ్చితంగా అమలు చేయాలన్నారు. ప్రలోభాలకు గురిచేసే చర్యలను నిరోధించేందుకు గట్టి నిఘా పెట్టాలని, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు నిష్పక్షపాతంగా, పారదర్శకంగా, నిబద్ధతతో ఎన్నికల విధులు నిర్వర్తించాలని సూచించారు. ఎన్నికల సంఘం నిబంధనలను పక్కగా పాటించాలన్నారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని, డబ్బు, మద్యం, ఇతర వస్తువుల పంపిణీపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఏసీపీ బోనాల కిషన్, ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారి అజిత్‌రెడ్డి, లైజన్ ఆఫీసర్ ఆజాద్ పాల్గొన్నారు.

## 'నిబంధనల మేరకే గుర్తుల కేటాయింపు'

వరంగల్, నవంబర్ 15: ఎన్నికల సంఘం నిబంధనల మేరకే అభ్యర్థులకు గుర్తులు కేటాయించినట్లు కేంద్ర ఎన్నికల పరిశీలకుడు షణ్ముగ రాజన్, తూర్పు రిటర్నింగ్ అధికారి షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. బుధవారం నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగిసిన అనంతరం బరిలో నిలిచిన స్వతంత్ర అభ్యర్థులకు గుర్తులు కేటాయించారు. రాష్ట్రంలో గుర్తింపు పొందిన పార్టీలకు ఎన్నికల సంఘం కేటాయించిన గుర్తులు ఇచ్చామన్నారు. ఎన్నికల సంఘం గుర్తింపు పొందని, రిజిస్టర్ కాని ఇండిపెండెంట్ అభ్యర్థులకు ఎన్నికల సంఘం సూచించిన నిబంధనల మేరకు తెలుగు అక్షరమాల ప్రామాణికంగా అభ్యర్థులకు గుర్తులు కేటాయించామన్నారు. నామినేషన్ సందర్భంగా అభ్యర్థులు తెలిపిన విధంగా బ్యాలెట్‌పై పేరును ముద్రిస్తామన్నారు.

**బహిరంగ ప్రకటన**

ఇందుమూలముగా నా క్లయింటు M/s. Shriram Finance Ltd., Warangal-1 Branch వారు ఇచ్చిన బొగొట్టు ప్రకారం యావన్మందికి తెలుపునది ఈ క్రింది షెడ్యూలులో చూపిన స్థిరాస్థి రిజిస్ట్రార్ తనఖా చేయించుకొని, శ్రీ/శ్రీమతి DOUDU PADMA, W/o. BABU, గారికి ఋణము ఇచ్చుటకు నిర్ణయించుకోన్నాము. కావున సదరు వ్యవహారముకు సంబంధించి, సదరు షెడ్యూలు స్థిరాస్థిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు, చార్జీలు, క్లెయిములు, తనఖాలు, అగ్రిమెంట్సు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్న యెడల నాటి నుండి (5) ఐదు దినములలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాత పూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కాదు.

**SCHEDULE OF THE PROPERTY**

House with Open place baering G.P. H.No. 4-98/3, to an extent of 484.00 Sq.Yards (or) 404.67 Sq.Mtrs., including A.C. Sheets Roof Plinth Area:380.00 Sq.Feets, Situated at Geesugonda (V) & (M), Warangal Dist., within the limits of Grama Panchayath Board Geesugonda and within the Registration District Warangal and Jurisdiction of Sub-Registrar Office, Warangal (Rural), bounded by: East: Land of D.Babu, West: 12'-0" wide Road, North: House of M.Sammaiah, South: House of K.Sambaiah.

Sd/- **NALLELLA SURENDER, NALLELLA SUHAS**
ADVOCATES, H.No. 1-8-489, Haritha Residency, Balasamudram, HNK, Warangal. Cell: 9849365117